ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 21-01-2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సమర్ధవంతమైన వ్యవస్థలే - కృత్రిమ మేధస్సు AI భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.
2. 83 భాగస్వామ్య దేశాల రాయబారులు, హైకమిషనర్లతో కేంద్ర మత్స్యశాఖ న్యూఢిల్లీలో ఈరోజు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనుంది
3. దేశంలో బిటుమినస్ కాంక్రీట్ తో రోడ్లను నిర్మించడంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 4 గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లను సాధించింది.
4. భారత్, న్యూజిలాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్ లో బాగంగా తొలి మ్యాచ్ నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ రోజు జరగుతుంది.

---------------------------------

**VAISHNAW- INTERVIEW**

చిన్న, సమర్ధవంతమైన వ్యవస్థలే - కృత్రిమ మేధస్సు AI భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు లో మాట్లాడుతూ మంత్రి... ప్రపంచవ్యాప్తంగా AI పనులలో దాదాపు 95 శాతం ప్రస్తుతం చిన్న వ్యవస్థల ద్వారానే జరుగుతున్నాయని పేర్కొన్నారు. కేంద్రీకృత AI పరిష్కారాలను అభివృద్ధి చేయాలనే భారతదేశ వ్యూహానికి ఈ వ్యవస్థలు మద్దతు ఇస్తున్నాయని అన్నారు. భారతదేశంలో 50 బిలియన్ల నుండి 120 బిలియన్ల పారామీటర్ల పరిధిలో నిర్మిస్తున్న 12 AI నమూనాలు, అన్ని రంగాలలోని సంస్థల AI అవసరాలను తీర్చగలవని వైష్ణవ్ చెప్పారు. మోడల్ అభివృద్ధి, సెమీకండక్టర్ల తయారీ,

మౌలిక సదుపాయాలు ఇంధనంతో సహా పలు రంగాలలో కృత్రి మ మేధస్సులో భారత్ సాధించిన పురోగతిని వైష్ణవ్ వివరించారు.

**S/B- VAISHNAW**

**NSD**

---------------------------

**WEF - INDIA IN DAVOS**

భారత్ లో లక్షలాది గృహాలకు, వ్యవసాయ భూములకు అందుబాటు ధరల్లో సౌర విద్యుత్ ను అందించడంలో సాధించిన విజయాన్ని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో అంతర్జాతీయ సౌర కూటమి ప్రముఖంగా ప్రస్తావించింది. ఈ సందర్భంగా ISA డైరెక్టర్ జనరల్ ఆశిష్ ఖన్నా మాట్లాడుతూ... 10 మిలియన్ గృహాలకు సూర్య ఘర్ రూఫ్‌టాప్ సోలార్ పథకం ద్వారా రైతుల పొలాలకు నీరందించేందుకు సౌరశక్తితో పనిచేసే PM KUSUM పథకం ద్వారా విద్యుత్ అందించడమే భారత్ లక్ష్యంగా పెట్టుకున్నదని  అన్నారు. కొత్త ఉద్యోగాలను సృష్టించగల AI, డిజిటల్ టెక్నాలజీ రంగాలపై కూడా ISA దృష్టి సారిస్తోందని ఖన్నా చెప్పారు. ఇంధనం కోసం ప్రపంచ AI మిషన్‌ను ప్రారంభించడానికి ISA చర్చలు జరుపుతోందని ఆయన అన్నారు.

**NSD**

---------------------------

**FISHARIES CONFERENCE**

83 భాగస్వామ్య దేశాల రాయబారులు, హైకమిషనర్లతో కేంద్ర మత్స్యశాఖ న్యూఢిల్లీలో ఈరోజు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తుంది. మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని బలోపేతం చేయడం, సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహం, అంతర్జాతీయ మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలుగా ఈ సమావేశం జరుగుతుంది. ఆసియా, ఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికా, ఓషియానియా, లాటిన్ అమెరికా, కరేబియన్

ప్రాంతాలకు చెందిన భాగస్వామ్య దేశాల రాయబారులు, హైకమిషనర్ల భాగస్వామ్యంతో ప్రభుత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తోందని మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**GADKARI- NHAI**

దేశంలో బిటుమినస్ కాంక్రీట్ తో రోడ్లను నిర్మించడంలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 4 గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లను సాధించింది. ఈ మేరకు కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అభినందిస్తూ.. అధునాతన సాంకేతికత, నాణ్యతా ప్రమాణాల ద్వారా ఈ విజయం సాధ్యమైందని, పెరుగుతున్న ఇంజనీరింగ్ నైపుణ్యం, సామర్థ్యాలను ఇది ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ విజయం ప్రపంచ స్థాయి రహదారులను నిర్మించడానికి, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కొత్త ప్రపంచ ప్రమాణాలను నెలకొల్పడానికి దోహదపడుతుందని అన్నారు.

**NSD**

---------------------------

**AIIMS ROBOTIC SURGERY**

న్యూఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞానాల సంస్థ (AIIMS) గత 13 నెలల్లో సర్జికల్ డిసిప్లిన్ విభాగం వెయ్యికి పైగా రోబోటిక్ సర్జరీలు పూర్తి చేసినట్లు వెల్లడించింది. దేశంలోని శస్త్రచికిత్స రంగంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొంది. సర్జికల్ డిసిప్లిన్ విభాగం అధిపతి ప్రొఫెసర్ సునీల్ చుంబర్ విలేకరులతో మాట్లాడుతూ... సంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే రోబోటిక్ సర్జరీ వల్ల శస్త్రచికిత్స అనంతరం రోగులకు కలిగే నొప్పి 50 శాతం తగ్గిందని తెలిపారు. రెసిడెంట్ డాక్టర్లు తమ శిక్షణ కాలంలోనే రోబోటిక్ సర్జరీలో అనుభవం పొందేందుకు తగిన అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

**Byte - Professor Sunil Chumber**

**NSD**

---------------------------

**POSTS ATM REVAMPS**

తపాలా శాఖ దేశవ్యాప్తంగా 887 ఏటీఎం లను పునరుద్ధరించింది. ఈ ఏటీఎంల ద్వారా వినియోగదారులు నగదును ఉపసంహరించుకోవడం, ఖాతా నిల్వలను తనిఖీ చేయడం వంటి ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను సులభంగా నిర్వహించుకోవచ్చని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, సరైన బ్యాంకింగ్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ చర్య ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**శ్రీధర్ బాబు - దావోస్**

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రపంచ ఆర్థిక వేదక వార్షిక సదస్సులో ఏర్పాటు చేసిన ఇండియా పెవిలియన్ ప్రారంభోత్సవంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... భవిష్యత్తును నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.... అందుకు అనుగుణంగా దార్శనికతతో కూడిన ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామన్నారు. దావోస్ వేదికగా తమ ప్రభుత్వం గత రెండేళ్లలో సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయల

పెట్టుబడులను సమీకరించిందన్నారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో ప్రయత్నాలు చేస్తామన్నారు.

**DESK**

----------------------

**CRICKET - IND VS NZ T20**

భారత్, న్యూజిలాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్ లో  భాగంగా తొలి మ్యాచ్ నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. వచ్చే నెలలో జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ సన్నాహాల్లో భాగంగా, సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుకు ఈ టీ20 సిరీస్ చాలా కీలకం. కాగా శుక్రవారం రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో  రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది.

**NSD**

**---------------------------**

**VP INAUGURATION**

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నిన్న న్యూఢిల్లీలో మహాదేవ్ దేశాయ్ లైబ్రరీ విస్తరణ విభాగాన్ని ప్రారంభించడంతో పాటు 'ఏజ్ ఆఫ్ ఎన్లైటెన్‌మెంట్ - మహాత్మా గాంధీస్ విజన్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఢిల్లీ లోని గాంధీ ఆశ్రమంలో ఉన్న హరిజన్ సేవక్ సంఘ్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ పుస్తకాన్ని విడుదల చేశారు.

**NSD**

**---------------------------**

**TRIPTI:ABHISHEK** **MP-II**

**21.01.2026**

**VAISHNAW- INTERVIEW**

Union Minister for Electronics and IT Ashwini Vaishnaw has said that

the future of Artificial Intelligence (AI) will be shaped by smaller, efficient models rather than extremely large systems. Mr Vaishnaw made these remarks during a private media interview, on the sidelines of the World Economic Forum in Davos, Switzerland. The Minister noted that nearly 95 per cent of AI work globally is currently handled by small models, a trend that underpins India's strategy of developing affordable and application-focused AI solutions. Mr Vaishnaw said the 12 AI models being built in India, ranging from 50 billion to 120 billion parameters, are capable of meeting the AI needs of enterprises across sectors.

**(VAISHNAW BYTE)**

Mr Vaishnaw outlined India's progress across the AI value chain, including model development, semiconductor manufacturing, infrastructure and energy. He said the country's semiconductor programme has advanced significantly, with construction underway at 10 plants, three of which have already begun pilot production. He noted that four more plants are expected to enter pilot and commercial production this year.

**(S/B- VAISHNAW )**

Highlighting emerging innovations such as sound-to-sound AI, Mr Vaishnaw said such innovations have the potential to redefine global AI applications. The Minister also expressed confidence that India would be among the leading innovators, pointing to the country's vibrant startup ecosystem, which now includes over 2 lakh startups and ranks among the top three globally.

**VISHNU/0451**

**SJA NP-II 20.01.2026**

**CRICKET - IND VS NZ T20**

In Men's Cricket, a 5-match T20 International series between India and New Zealand will begin tomorrow. The opening match of the series will be played at the Vidarbha Cricket Association Stadium in Nagpur. The match will begin at 7 PM. This will be a crucial T20 series for Suryakumar Yadav led Men in Blue, as part of their preparations for the upcoming ICC Men's T20 World Cup scheduled for next month.

Speaking on the eve of the first T20I against New Zealand, India's T20 captain confirmed that Ishan Kishan will slot in at No.3, underlining the management's faith in the batter who is part of the World Cup squad.

**[BYTE - SURYAKUMAR YADAV**

**https://x.com/BCCI/status/2013611255177847020]**

India will play the second T20I against New Zealand at the Shaheed Veer Narayan Singh International Stadium in Raipur on Friday, followed by remaining three matches.

**CHIRAG/NET/2317 HRS**

**SJA NP-I**
**20.01.2026**
**GADKARI- NHAI**

Union Minister for Road, Transport and Highways Nitin Gadkari has congratulated National Highways Authority of India (NHAI) for achieving 4 Guinness World Records for continuous Bituminous Concrete paving across Package-2 and Package-3 of the 6-lane Bengaluru-Kadapa-Vijayawada Economic Corridor. The Minister said that the achievement, enabled by advanced technology and stringent quality standards, reflects the country's rising engineering excellence and execution capability. He added that this achievement reinforces the nation’s commitment to building world-class highways and setting new global benchmarks in infrastructure development.

**<><>SAKLEN/ADITYA/2225HRS**

**TRIPTI MP-II 21.01.2026**
**WEF - INDIA IN DAVOS**

The International Solar Alliance (ISA) highlighted India’s success in delivering affordable solar power to millions of homes and farmers at the World Economic Forum (WEF) in Davos.

Speaking at the event, ISA Director General Ashish Khanna said India’s Surya Ghar rooftop solar scheme, which aims to reach 10 million households, and the PM KUSUM programme, which promotes solar-powered irrigation for farmers, offer practical models that other countries can adopt to expand electricity access and boost agriculture at low cost.

Mr. Khanna said the ISA is also focusing on the future of energy through AI and digital technologies, which can reduce costs, improve efficiency, and create new jobs. He added that discussions are underway to launch a global AI mission for energy, to be hosted by the ISA.

**(BYTE-ASHISH KHANNA)**

**https://x.com/ANI/status/2013661700340482508?s=20**

Another key issue raised was financing. While 2.1 trillion US dollars was invested in energy globally last year, Mr Khanna said this must rise to 3 to 4 trillion US dollars, with more long-term and affordable funding directed toward renewable energy.

The 56th Annual World Economic Forum Meeting is being held in Davos from January 19 to 23, with nearly 3,000 participants from over 130 countries under the theme A Spirit of Dialogue.

**MAYUR/ANI/0608**

**TRIPTI:ABHISHEK MP-I**
**21.01.2026**

**AIIMS - ROBOTIC SURGERY**

All India Institute of Medical Sciences AIIMS New Delhi has said that in the last 13 months, the Department of Surgical Disciplines at the institute has performed more than one thousand robotic surgeries, marking a significant advancement in surgical care in the country. Addressing a press conference, the Head of the Department of Surgical Disciplines, Professor Sunil Chumber said robotic surgery has led to a 50 per cent reduction in post-operative pain compared to traditional open surgeries. He added that patients undergoing robotic procedures also experienced 30 per cent shorter hospital stays, resulting in reduced healthcare costs. According to him, there has also been a 40 per cent reduction in surgical site infections due to the use of minimal incisions. Talking exclusively to Akashvani, Professor Chumber underscored AIIMS' commitment to enhancing patient care. He said that robotic surgery enables surgeons to carry out complex procedures with unmatched precision and accuracy, while also ensuring that the institution keeps pace with global advancements in medical technology.

Professor Chumber said that the successful installation of the robotic surgical system has opened new avenues for training young doctors. He added that the postgraduate training curriculum in robotic surgery at AIIMS is on par with that of renowned medical institutes across the world.

**Byte - Professor Sunil Chumber, GNR Mail**

**<><>CB/ANUPAM/NITIKA/0509**